


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 19 మే 2024 9 పేజీలు




# కారు మబ్బులు..!!

# కర్షకుల ఉరుకులు.. పరుగులు..



సూర్య, వేములవాడ




2 లో..


- రైతులను భయపెడుతున్న కారు మబ్బులు
- ఇప్పటికే పలుచోట్ల పూర్తయిన వరి ధాన్యం కొనుగోళ్లు
- కొన్ని కొనుగోలు కేంద్రాల్లో రవాణాకు సిద్ధంగా ఉన్న ధాన్యం

## గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు

## పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు
- తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి
- టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి
- గ్రూప్-1 ఎగ్జామ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష


2 లో..


సూర్య కరీంనగర్ ప్రతినిధి



## TS స్థానంలో TG తక్షణమే అమలు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



సూర్య కరీంనగర్ ప్రతినిధి

టిఎస్ స్థానంలో టిజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో దీంతో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నత అధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీ ని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలుపడ్డాయని (మిగతా 2లో)

## EAPCET- 2024 ఫలితాలలో

## "అల్ఫోర్స్" ఘనవిజయం

సూర్య కరీంనగర్ ప్రతినిధి


2లో..




# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు సీపీలు, ఎస్పీలు డీసీపీలతో హైదరాబాద్ నుంచి టీఎస్ పీ ఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీసీపీ లా అండ్ ఆర్డర్ లక్ష్మీనారాయణ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీ ఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు



తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజినల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపరిండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పలు జాగ్రత్తలపై అధికారులకు టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

## సెల్ఫోన్లను అనుమతించవద్దు..

**- పక్కాగా అరేంజ్మెంట్స్ చేయండి..**

**- దివ్యాంగులకు ప్రత్యేక గదులు**

**- జిల్లాలో 18,663 మంది అభ్యర్థులు..**

**- అభ్యర్థులు ఇబ్బంది పడకుండా చూడండి..**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

గ్రూప్-1 పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ సందర్భంగా సెల్ ఫోన్ లను, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోనికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్లో గ్రూప్ వన్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 36 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 18,663 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు కన్ఫ్యూజ్ కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్ష కేంద్రంలోకి పంపించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొన్నారు. జూన్ 9న 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలని, నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మే 22న హైదరాబాద్లో బయోమెట్రిక్ పోలీస్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. టీఎస్పీఎస్సీ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష జరిగేలా చూడాలని తెలిపారు. దివ్యాంగులు అంద అభ్యర్థులకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, డీసీపీ లా అండ్ ఆర్డర్ లక్ష్మీనారాయణ, జగిత్యాల జెఎన్టియూ కళాశాల ప్రొఫెసర్ బీ సతీష్ కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరిండెంట్ కాలీ చరణ్, కరీంనగర్ ఉమెన్స్ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, రజినీ పాల్గొన్నారు.

# EAPCET- 2024 ఫలితాలలో "అల్ఫోర్స్" ఘనవిజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శనివారం ప్రకటించబడిన EAPCET- 2024 ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి ఫలితాలలో మా "అల్ఫోర్స్" విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారు. వి.హాసిని 114, ఎన్. హేమంత్ 157, జి. శ్రీహాస్ 166, కె. సుప్రియ 296, ఎన్. జ్ఞానద 480, వి. శ్రీముఖి 568, యమ్. వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్ రెడ్డి 610, పి.జ్యోతిర్మయిరెడ్డి 863, శ్రీ వెన్నెల 876, తేజస్వీని 942, ఏ.శివవరుణ్ 973, సి.హెచ్. అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986,



మలిహాఫాతిమా 992 వ ర్యాంకు సాధించారు. 16 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 39 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 63 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 116 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి ఈ సందర్భరముగా తెలియజేశారు. వారు మాట్లాడుతూ తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయుచున్నాయని అన్నారు. ఈ మధ్య ప్రకటించబడిన IIT (MAIN) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించింది. 450 మంది విద్యార్థులు IIT (ADVANCED)కు అర్హత సాదించడం



"అల్ఫోర్స్" మరో సంచలనం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగుతుంది. రాబోయే IIT (ADVANCED), NEET ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని అన్నారు. EAPCET- 2024 ఫలితాలలో ర్యాంకులు సాదించిన "అల్ఫోర్స్" చిన్నారులను, వారి తల్లిదండ్రులను మనఃస్ఫూర్తిగా అభినందలు తెలియజేశారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# TS స్థానంలో TG తక్షణమే అమలు

(మొదటి పేజి తరువాయి)

పేర్కొన్నారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు,వెబ్సైట్లు, ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు.. ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్స్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల జిల్లా అధికారులు తగిన నివేదికలు పంపాలని, ఆ నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# రాజీమార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలి

**సూర్య -కోరుట్ల**

హింస ద్వారా కాకుండా రాజీమార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలి కోరుట్ల సివిల్ కోర్టుజడ్జి కే. పావని పిలుపునిచ్చారు. మండలంలోని కల్లూరు గ్రామంలో శనివారంఉపాధి హామీ పథకం మహిళలు అలాగే రైతులు. వ్యవసాయ కూలీలు. బీడీ కార్మికులు. గ్రామంలోని యూత్ సభ్యులతో పాల చెరువు దగ్గర ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతిరోజు ప్రతిక్షణం మనం. ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొంటున్న సమస్యలను. కొట్లాటలు హింస ద్వారా కాకుండా రాజీమార్గంలోవెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసుకోవాలని అన్నారు. అలాగే భార్యాభర్తల, తల్లిదండ్రి. మరే ఇతర కుటుంబ సభ్యుల సమస్యలు ఉన్న ఆనుకుల వాతావరణంలో మాట్లాడుకోవాలని, చట్టాన్ని అతిక్రమించి పనిచేయరాదని, గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికైనా అపురూపంగా డబ్బులు ఇచ్చినట్లయితే. తప్పనిసరిగా ప్రామిసరీ నోటు రాయించుకోవాలని, అలాగే ఈ మధ్య సైబర్ క్రైమ్ తార స్థాయికి వెళ్లిందని ఇక్కడనుండో మీ సెల్ ఫోన్ కి మెసేజ్ పెట్టి మీ డబ్బుల్ని కొట్టేస్తున్నారని వారి నుండి జాగ్రత్తగా మసులుకోవాలన్నారు. అలాగే వ్యక్తులకు ఉన్న హక్కులతో పాటు బాధ్యతలను కూడా మర్చిపోవద్దనిఅందరూ సోదరా సోదరి భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుటి శ్రీనివాసరావు, కల్లూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, క్యాషియర్ రాజశేఖర్,సీనియర్ ఏసీ మెంబర్ కొంపల్లి సురేష్, సదా శివరాజ్, వివేక్,తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కారు మబ్బులు...! !

# కర్షకుల ఉరుకులు.. పరుగులు..

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజకవ ర్గంలో వాతావరణంలో చోటు చేసుకుంటున్న మా ర్పులు మండలంలో అన్నదాతల్లో ఆందోళన నెల కొంటుంది. ఓ వైపు కారు మబ్బులు మూసుకొస్తుండడం,ఆకాశం మబ్బులతో కమ్ముకుపోతుండడంతో అకాల వర్షాలు రైతన్నలను భయపెడుతున్నాయి. ఇప్పటికే వరి పంట చేతికి వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కుప్పలుగా పోశారు. అకాల వర్షాలు కురిస్తే ఎక్కడ తమ ధాన్యం తడిసిపోయి వర్షానికి కొట్టుకుపోతు%శీ%దోనని,రైతులు ఆగమాగం అవుతున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తికాగా మరికొన్ని కేంద్రాల పరిధిలోని అన్నదాతలను కలవరపెడుతోంది. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను ముమ్మరం చేసి కొనుగోళ్లు నిర్వహించాలని రైతుల నుండి డిమాండ్ వస్తోంది. ఆకాశాన్ని కమ్మేస్తున్న మబ్బులు ప్రతీ యాసంగి సీజన్లో అకాల, వడగండ్ల వర్షం కురవడం సర్వసాధారణం. సరిగ్గా కోతల సమయంలోనే అకాల వర్షాలు కురుస్తుండడంతో ప్రతీ ఏటా రైతుల ధాన్యం తడిసిపోతుండడంతో రైతులు నష్టపోతూ వస్తున్నారు. గత నెల రోజుల నుంచి పగటిపూట ఉష్ణోగ్రతలు చాలానే పెరిగాయి. ఎండలు ముదిరిపోయాయి. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు అయితే ఆకాశాన్ని కారుమబ్బులు కమ్మేస్తుండడంతో రైతులు ఆగమాగం అవుతున్నారు. కారుమబ్బులు కమ్మేస్తుండడంతో ఎక్కడ అకాల వర్షాలు కురుస్తాయోనని రైతుల్లో ఆందోళన నెలకొంది.

# తడిసిన ధాన్యాన్ని కోతలు లేకుండా కొనుగోలు చేయాలి

## - మండల బీజేపీ అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలం లో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని శనివారం బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు సందర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా, కటింగ్ లేకుండా కొనుగోలు చేసి మద్దతు ధరకు రూ 500 బోనస్ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను ఘోరంగా మోసం చేయడం జరిగిందని దుయ్యబట్టారు. వరి ధాన్యం కొనుగోలుకు ముందు సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష జరపవలసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల గురించి



పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ నిన్న సమీక్ష పేరిట రైతులను మభ్య పెట్టడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని, కానీ ఇప్పటికే 80% ధాన్యం కొనుగోలు పూర్తి కావడం జరిగిందని, వరి ధాన్యం అమ్ముకున్న రైతులకు జరిగిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా పూరిస్తదో చెప్పాలని తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్ల మీద ఉన్న ధ్యాస రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని ఆక్షేపించారు. వెంటనే తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేసి, క్వింటాల్ వరి ధాన్యానికి రూ 500 బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనట్లయితే రైతులను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరెల్లి శ్రీనివాస్, ఉప్పుల రమేష్,కందాల రాజేందర్, మడ్డి శ్రీనివాస్, మురహరి గోపాల్, గొర్రె ఓదెలు, గరుకుంట్ల అనిల్ చింతల విజేందర్, ఉడుత ఐల్లయ్య, వలసని సునీల్, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెనపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**- అమ్మవారికి పెద్ద ఎత్తున బోనమెత్తిన ముదిరాజులు...**

**సూర్య సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలోని ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ముదిరాజులు శనివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు కుర్జి శ్రీనివాస్ స్వామి,శ్రీహరిహర పీఠం వ్యవస్థాపకులు కుర్జీ ఆదిశేష వర్ధనస్వామి ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారికి నవ కలశ స్థాపన,అభిషేక కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండాలని,గొడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. భవిష్యత్తులో మరింత ఐక్యతగా ఉండి అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెసరి సంపత్, ఉపాధ్యక్షుడు గుల్ల రమేష్,కార్యదర్శి కుందేళ్ళ సమ్మయ్య, కుల పెద్ద మనిషి గుళ్ళ వెంకటయ్య,గుళ్ళ శ్రీనివాస్,పొన్నం వెంకటయ్య, రొయ్యల జనార్ధన్, బొల్లి శ్రీనివాస్, నీల కృష్ణా, నీల శ్రీనివాస్,పర్శవేని విజయ్ కుమార్,బొల్లి నరేష్,బొల్లి సురేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**- దొగ్గలి శ్రీధర్ డిమాండ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభావాన్ని కోరారు.విద్యా సంవత్సరం చివరి దశకు వచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని అన్నారు.2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ లోనే 114కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. దీనితో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు ఆందోళన పడుతున్నారని అన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.గత మూడు సంవత్సరముల నుండి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధారమైన విషయమని అన్నారు. తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థులను, కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.అలాగే బీసీ గురుకులాల్లో మరియు బీసీ సంక్షేమ వసతి గృహాల్లో తగినంత సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వెజిటేబుల్స్,ఫ్రూట్స్ షాప్‌ను సద్వినిగం చేసుకోవాలి

**- షాప్ ప్రారంభోత్సవంలో సర్పంచ్ కొండ గణేష్**

**సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



వెజిటేబుల్స్, ఫ్రూట్స్ షాప్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాజామాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గణేష్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ వేనక్కేపల్లి పెట్రోల్ పంపు ఎదురుగా బోయిని శ్రీనివాస్ లతా దంపతులు ఏర్పాటుచేసిన వెజిటేబుల్స్,ఫ్రూట్స్ షాప్ ను కొండ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ గతంలో ఫ్రూట్స్ కావాలంటే హుజురాబాద్, హుస్నాబాద్,క రీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్లి కొనుక్కోవలసిన పరిస్థితి ఉండేదని,ఇప్పు డు మన దగ్గరలోనే వెజిటేబుల్ షాప్ ను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.వెజిటేబుల్స్, ఫ్రూట్స్ షాపును ఏర్పాటు చేసిన బోయిని శ్రీనివాస్ లతా దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వినియో గదారులకు నాణ్యమైన కూరగాయలను, పండ్లను విక్రయించాలని వారికి సూచించారు. ఫ్యాక్స్ డైరెక్టర్ కొడగాని మోహన్ రావు, బొమ్మగాని రాజు గౌడ్, సైదాపూర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పున్నం రామ్మూర్తి,గౌరవ అధ్యక్షులు దూకిడి తిరుపతి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి,గడ్డం శేఖర్, అందే అనిల్, మాజీ వార్డు సభ్యులు కాలువల సాగర్, గాదపాక కార్తీక్,మొలుగురి రాజు, కల్వల ప్రశాంత్,భవన నిర్మాణ సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నదాతలు ఆందోళన చెందొద్దు....

**- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలంటూ మంత్రి పొన్నం అదేశం..**

**సూర్య చిగురు మామిడి**



చిగురు మామిడి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని కాంగ్రెస్ ప్రభుత్వము అండగా ఉంటుందని డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలపై మంత్రి పొన్నం ఆరా తీసినట్లు ఆయన తెలిపారు. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి తాలు లేకుండా కొనుగోలు చేయాలంటూ కలెక్టర్ కు మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా దాన్యం కొనుగోలు వేగవంతం అవుతుందని ఆయన తెలిపారు. మంత్రి పొన్నం అమెరికా పర్యటన ఉన్నప్పటికీ ఇక్కడ పడుతున్న వర్షాలు తో ప్రజలకు ఏమి నష్టం జరుగుతున్నాయి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారని ఆయన వివరించారు. రైతులెవరు అధైర్యపడవద్దు అని... ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని ఆయన వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు ఆందోళన చేందొద్దు అని ఆయన భరోసా కల్పించారు.

## దేవాలయంలో చాలీసా పారాయణం

**సూర్య, హుజూరాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం ఆంజనేయ స్వామి భక్తులు చాలీసా పారాయణం నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దేవాలయ ఆవరణలో హనుమాన్ జయంతి వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు విద్యానంద్, సత్యం అంజి తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ భక్తులకు అన్నదానం....**

హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆంజనేయ స్వామి భక్తులకు ఎదులాపురం వాకర్స్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతాప రమేష్, భూసారపు శంకర్, ప్రతాప శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం - రైతు సంక్షేమ ప్రభుత్వం

**- జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**

**సూర్య చిగురు మామిడి...**



చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, పీచుపల్లె గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిసన దాన్యాన్ని జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ వర్షం వల్ల ధాన్యానికి ఎలాంటి నష్టం జరగలేదని, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఈ యాసంగి సీజన్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, నష్టం వాటిల్లకుండా సజావుగా కొనుగోళ్లు పూర్తిచేసిందన్నారు. ఇప్పటికి మండలములో 2,3 సెంటర్లల్లో తప్ప పూర్తి స్థాయిలో కొనుగోలు పూర్తి అయ్యిందన్నారు. ఈ సీజన్లో 1943 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారన్నారు.ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గతములో లాగ అధిక తూకం, తాలు పేరుతో మిల్లర్లు క్వింటాల్ కి 5,6 కిలోల తరుగులాంటి ఇబ్బందులు లేకుండా రైతన్నకు అన్ని విధాల అనుకూలంగా ధాన్య సేకరణ జరిగిందన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు కూడా జమా అయ్యాయన్నారు. బీజేపీ, టిఆర్ఎస్ పార్టీలు రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతున్నాయని, అధికారములో ఉండి రైతు సంక్షేమాన్ని మరిచారన్నారు. కేంద్రములో బీజేపీ సర్కారు నల్ల చట్టాలు తెచ్చి రైతన్న నడ్డివిరిచిందని, ఢిల్లీ భార్డర్లో వందలాది మంది రైతన్నల చావుకు కారణమైందన్నారు. బిఆరెస్ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిందని, లక్ష రూపాయల రుణ మాఫికి కాలయాపన చేసి దశల వారీగా ఇచ్చిందని, ఆత్మ హత్యలు చేసుకున్న రైతులకు ఆదుకోవడములో విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు నెలాకరుకల్లా 2 లక్షల రుణ మాఫిని చేసి తీరుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాననడం రైతుల పట్ల తమ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణు, గజ్జల రాములు, ముస్కు ప్రభాకర్ రెడ్డి, పైడిపెల్లి సతీష్, మర్రి శ్రీనివాస్, గుళ్ల సదానందం, యువత నాయకులు గట్టు ప్రశాంత్, కల్వల రాజేశ్వర్ రెడ్డి, పైడిపెల్లి చంద్రయ్య, నవీన్, మధు సిలువెరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల దొంగ అరెస్ట్...

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం సుందర గిరి గ్రామానికి చెందిన గంగర రాజు, రెడ్డి మల్లేశం రైతులకు చెందిన ఆవులు శుక్రవారం రాత్రి నుండి కనిపించకపోగా ఆందోళన చెందిన రైతులు స్థానికంగా శనివారం ఉదయం వెతకడం ప్రారంభించారు. బంజరుపల్లి గ్రామంలోని పాలగుట్ట వద్ద ఒక వ్యక్తి ఆవులను తీసుకుని వెళ్ళుచుండడం గమనించి అట్టి వ్యక్తిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజేష్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఆవులను సంబంధిత రైతులకు అప్పగించారు.

## ఆసక్తి ఉన్న కూలీలకు ఈజిఎస్ లో పని కల్పించాలి

### - జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ దివాకర

**సూర్య జగిత్యాల**

వచ్చే వారం నుండి అన్నీ గ్రామాలలో ఈజిఎస్ పనులకు రావడానికి ఆసక్తి కలిగి ఉన్న కూలీలను గుర్తించి వారందరిని పనికి తీసుకురావడానికి తగు చర్యలు తీసుకోవాలని జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యంపీడీఓ, ఏపీఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నెల రోజుల వరకు ప్రతి గ్రామంలో నిరంతరంగా పని కల్పించుటకు కావాల్సిన పనులను గుర్తించి సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలాల వారీగా తక్కువ లేబర్ రిపోర్ట్ అవుతున్న, తక్కువ లేబర్ వస్తున్నందుకు కారణాలు తెలుసుకొని ఎక్కువ మొత్తంలో కూలీలు హాజరు అగుటకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎక్కువ కూలీలు హాజరు అవుతున్న గ్రామాలలో ఒక పని పూర్తి కాగానే



మరొక పనిని గుర్తించి కూలీలు పనికి వచ్చేటట్లు, హాజరు శాతం తగ్గకుండా చూడాలని సూచించారు. ఒకే కుటుంబంలోని ఎక్కువ మంది కూలీలు పని వచ్చేటట్లు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఎక్కువ కుటుంబాలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పించుటకు గ్రామాల వారీగా తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అన్నీ గ్రామాలలో పనులు, పంట కాలువలు, పూడిక తీత పనులు, రైతులకు ఉపయోగపడే పనులను ఎక్కువ మొత్తంలో చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా ఇతర అంశాలకు సంబంధించి అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించినటువంటి పనులను జూన్ 12 లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలం సమీపిస్తున్నందున అన్నీ గ్రామాలలో చెత్తను తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయుటకు, వాన నీరు నీలిచి ఉండే ప్రాంతాలను గుర్తించి వారిని పూడ్చాలని, అయిల్ బాల్స్ వేయడం వంటివి చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా ఫాగింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ప్రతి మంగళ వారం, శనివారం వారికి కేటాయించిన గ్రామాలలో పర్యటించి పారిశుధ్యమునకు తగు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సి. ఇ. ఓ. రఘువరన్, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మదన్ మోహన్, అన్నీ మండలాల ఎం. పి. డి . ఓ.లు , ఏ. పి. ఓ. లు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

### - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులపూర్ గ్రామానికి చెందిన దిటి శ్రీనివాస్, దిటి మహేష్ లు పాత కక్షల నేపథ్యంలో హత్యకు గురి కాగా వారి కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ప్రత్యర్థుల దాడిలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన శనివారం శ్రీనివాస్, మహేశ్ ల పార్థివ దేహాలకు నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్,మహేష్ కుటుంబాలకు పదివేల రూపాయలు చొప్పున 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో సహాయ పడుతామని లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. విప్ వెంట బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, నాయకులు నర్సాగౌడ్ ,బీర్పూరి తిరుపతి,మదన్ ,సంతోష్ తదితర నాయకులున్నారు.



## ఈనెల 20న బీడీ కంపెనీల యజమానులతో చర్చలు

**సూర్య -కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న టేకదారులకు కమిషన్ రేటు పెంపు నకైఈ నెల 20న నిజాంబాద్ లో చర్చలకు ఆహ్వానించారని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సుతారి రాములు తెలిపారు. వివిధ నమూనా బీడీ పరిశ్రమలలో పనిచేసే బీడి టేకదారులకు మార్చి నెలతో రెండు సంవత్సరాల క్రితం చేసుకున్న ఒప్పందం గడువు ముగిసినందున కమిషన్ రేటు తిరిగి పెంచాలని డిమాండ్ నోటీసు బీడీ యజమానులకు ఇవ్వడంతో స్పందించిన బీడీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జితేంద్ర భాయ్ పటేల్, కార్యదర్శి ధర్మేంద్ర గాంధీ చర్చలకు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. 1000 బీడీలకు గతంలో ఉన్న 18 రూపాయల కమిషన్ రేటును 30 రూపాయలకు పెంచాలని అలాగే బిడి కేకదారుల దగ్గర సేకరించిన సెక్యూరిటీ డబ్బులు లక్ష రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి వడ్డీ టేకిదారు ఖాతాలో జమ చేయాలని బీడీ కార్మికులకు ప్రతినెలా ఇచ్చే కూలీ డబ్బులను నేరుగా బ్రాంచి టేకేదారు ద్వారా పంపిణీ కార్మికులకు చేయించా అన్నారు. లేబర్ లైసెన్సులు ఇంటి అద్దెలు మున్సిపల్ టాక్సీలు బీడీ యజమానులే ఇవ్వాలన్నారు .పిఎఫ్ ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే జీవన భృతిని ఆసరా పెన్షన్ 4000 రూపాయలను చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో దేశాయి బీడీ, టెలిఫోన్ బీడీ ,శివాజీ బీడీ, చార్ భాయ్ బీడీ ,థిస్ నెంబర్ వీడి ,భరత్ బీడీ, మయూర్ బీడీ ,గౌతమ్ బీడీ ,జెమినీ బీడీ, సీజే పటేల్ బి డి ,టేకేదారులు బాపూరావు ,సాంబయ్య, బలరాం రమేష్ ,రవి ,సత్తయ్య, నరసయ్య ,మల్లేశం ,ప్రశాంత్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర కళ్యాణంలో పాల్గొన్న సుజిత్ రావు

**సూర్య మెట్‌పల్లి:-**



మండలంలోని వెంపేట గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కళ్యాణానికి హాజరై సుజిత్ రావు కు ఆలయ కమిటీ సభ్యులు పురోహితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో కల్లెడ గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి,చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి, బద్దం అంజి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీన్, ఏలేటి వినోద్,చిల్లువేరి నరేందర్, రాజేందర్,ఎంపీటీసీ రాములు, వేములవాడ దేవస్థాన మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్, యండి మెహబూబ్ ఖాన్, కోరుట్ల అసెంబ్లీ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, కోరే రాజ్ కుమార్,యండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గంలోని చిన్న మెట్టుపల్లి గ్రామంలో వెలసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవింద మాంబ అమ్మవార్ల కళ్యాణం శని వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణారావుకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం వేద ఆశీర్వచనం అందచేసీ తీర్థప్రసాద వితరణ చేశారు . అన్నదాన కార్యక్రమంలోజువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లి నరసయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్, సరికిల నరేష్, లింగారెడ్డి ,జైరెడ్డి ,రహీం ,గులా%శీ% అనంతరెడ్డి ,భక్తులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు కు ఎన్నారై ఘన సన్మానం...

**సూర్య మెట్‌పల్లి:-**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ను కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కుమారుడు ఎన్నారై జుబేర్ ఘనంగా సన్మానించారు. జుబేర్ దుబాయ్ నుండి ఇటీవల స్వగ్రామానికి తిరిగి రావడంతో సుజీత్ రావు శనివారం ఖుతుబోద్దీన్ ఇంటికి వెళ్లి జుబేర్ యోగక్షేమాలు తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా జుబేర్ సుజీత్ రావు ను శాలువాతో సన్మానించాడు.

## గీతా పఠనంతో ప్రశాంతత

**సూర్య- కోరుట్ల**

పట్టణంలో గత పద్దెనిమిది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఝాన్సీ రోడ్ లోని త్రిశక్తి దేవాలయంలో గీతా సత్సంగ్ ఆధ్వర్యంలో శ్రీ చీలమంతుల ఛత్రపతి 76 వ గీతా జ్ఞాన యజ్ఞంలో భాగంగా శ్రీ క్రిష్ణ పరమాత్మునికి పుష్పార్చన నిర్వహించి 256 రకాల నైవేద్యాలను సమర్పించి భక్తులకు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గీతా ప్రబోధకులు శ్రీ చీలమంతుల ఛత్రపతిభక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత ప్రతి మానవుని జీవితానికి మార్గదర్శకంగా ఉంటుందని,ఈ గ్రంథం ప్రతీ మనిషికి వ్యక్తిగత, సామాజిక ధర్మాలపై స్పష్టమైన దారి చూపిస్తుందని కర్మనిరతిగా ఉండటం, స్వకర్తవ్యాన్ని నిర్వర్తించడం, భగవంతుని భక్తిగా జీవించడం గీతలో ప్రబోధించబడ్డాయని,శ్రీమద్భగవద్గీతను కేవలం ఒక గ్రంథంగా కాకుండా, జీవిత సత్యాలను బోధించే ఒక మార్గదర్శకంగా



భావించవచ్చునని, ప్రతి సంకట సమయాల్లో, మనం గీతా బోధలను అనుసరించడం ద్వారా మన సమస్యలకు సమాధానాన్ని పొందవచ్చునని, శ్రీమద్భగవద్గీత ఒక సర్వకాలిక మహత్యగ్రంథం అని, అది మనం నైతికంగా , ఆధ్యాత్మికంగా ఉన్నతంగా ఎదగడానికి సహాయపడుతుందని, కృష్ణుడి సందేశాలు మన జీవితాలను మార్గనిర్దేశించేవిగా ఉంటాయి.కావున మనం శ్రీమద్భగవద్గీత చదవడం మరియు దాని ఆచరణ మనిషికి నిత్యనూతన స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు.ఈ సందర్భంగా గీతా సత్సంగ్ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం శ్రీ ఛత్రపతి76వ గీతా జ్ఞాన యజ్ఞ సమాపనోత్సవం మరియు ఛత్రపతి ఇప్పటికి 75గీతా జ్ఞాన యజ్ఞాలు పూర్తిచేసి 76వ గీతా జ్ఞా.న యజ్ఞం నిర్వహిస్తున్న సందర్భంగా అమృతోత్సవాలు అనగా వజ్రోత్సవ వేడుకలు , పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో శ్రీ ఛత్రపతి వద్ద భగవద్గీత శిక్షణ పొందిన పూర్వ విధ్యార్థులు అందరూ పాల్గొనవలసినదిగా పిలుపునిచ్చారు. అదేవిధంగా జగిత్యాల, కరీంనగర్, మెట్‌పల్లి, కమ్మర్‌పల్లి,ఖానాపూర్,రాయికల్, మల్లాపూర్, హైదరాబాదు, బొంబాయి, కాగజ్‌నగర్, పెద్దపల్లి సత్సంగ్ శాఖల ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సామాజిక వేత్త మంచాల జగన్, కట్కం గణేష్, కట్ట నారాయణ, అడ్వాల ప్రభాకర్, కోటగిరి పరమేశ్వర్, జనార్ధన్, రేగుల భూమానందం,పవన్, సత్సంగ్ సభ్యులు, అభ్యాసకులు,భక్తులు పాల్గొన్నారు.

# రైతులెవరు అధైర్య పడవద్దు

**– తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.**

**–పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అకాల వర్షాలకు దాన్యం తడిసిన రైతులు ఎవరు అధైర్య పడవద్దని, తడిసిన ప్రతి గింజను ఎలాంటి కటింగ్ లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం కుప్పలను శనివారం ఆయన పరిశీలించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వెన్నంపల్లి, మంగపేట, కూనారం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు. ధాన్యం కుప్పలను పరిశీలించి, ధాన్యం తేమను చూసి నిర్వాహకులతో మాట్లాడారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 80% వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని కొన్ని కేంద్రాల్లోనే ధాన్యం మిగిలి ఉందని కేంద్రా ల నిర్వహకులు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, లారీల కొరత లేకుండా చూస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రాష్ట్రంలో రైతు ప్రభుత్వం పాలనలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుం దన్నారు. గత ప్రభుత్వాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆర్థిక బలోపేతం కోసం కృషి చేస్తుందని, రైతులకు వచ్చే వర్షాకాలం నుండి రూ 500 బోనస్ చెల్లిస్తా మని, రైతుల రుణమాఫీ తీరుస్తామన్నారు. తడిసిన ప్రతి గింజను కేంద్రాల్లో కొనుగోలు చేయాలని నిర్వాహకు లకు సూచించారు. మాజీ ఎంపీపీ గోపగోని సార య్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు డొంకెన మొగి లి, బంగారు రమేష్ ,అల్లం దేవేందర్, ఎండి కలిముద్దీన్, సబ్బ ని రాజమల్లు, వెల్తురు రమేష్, రానవేన శ్రీనివాస్, అరెల్లి రమేష్, శివరామకృష్ణ, గణపతి, శ్యామ్, రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**– కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి**

**–తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ హమాలీ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో గల రైల్వే హమాలీ గూడ్ షెడ్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటి సామ్రాజ్యంమాట్లాడుతూ గోదాములు, రైల్వే గూడ్ షేడ్స్, రైస్ మిల్లులు, మార్కెట్ యార్డులు, ఐకెపి సెంటర్లు, వివిధ సంస్థలు, స్థలాలు, ప్రదేశాలలో పనిచేసే హమాలీ కార్మికులకు భద్రతా భరోసా కరువైందని, బస్తాలు బరువులు మోస్తూ భద్రతా భరోసా లేని జీవితాలు గడుపుతున్న హమాలి కార్మికులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించే విధంగా హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పని భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ మొదలగు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో నిరక్షరాస్యులు మాత్రమే హమాలీ పనిచేసేవారని నేటి పరిస్థితులలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక రైస్ మిల్లులలో, బియ్యం గోదాములలో, మార్కెట్ యార్డులలో, దుకాణాలలో హమాలీ పనిచేస్తు కుటుంబాలను పోషిస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో హమాలీ కార్మికులు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో యజమానులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తూ స్థానిక హమాలీ కార్మికులకు బదులుగా బీహార్ కార్మికులను రప్పించుకొని తక్కువ రేట్లతో పని చేయించుకుంటూ ఎక్కువ మొత్తంలో లాభాలు ఆర్జిస్తూ ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించిన స్థానిక హమాలీ కార్మికులను పనుల నుండి తొలగిస్తున్నారని ప్రశ్నించే హక్కును హరిస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా లోని జగిత్యాల, సుల్తానాబాద్, రైల్వే గుడ్ షెడ్ లలో బస్తా రేట్లలో కోతలు పెడుతూ లారీ మామూళ్లు హరిస్తూ కొంతమంది గుత్తేదారులు కార్మికుల పొట్ట కొడుతున్నారని, నిలదీసిన వారిని నిర్దాక్షంగా పనుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గోదాములలో సైతం బిహారీ కార్మికులతో పని చేయిస్తూ యజమానులు స్థానిక హమాలి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని హమాలీ కార్మికులకు తెలంగాణ హమాలీ కార్మిక సంఘం అండగా ఉంటుందని అన్నారు. అనంతరంతెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.వివిధ సంస్థలలో గల హమాలీ రేట్లను పరిశీలించటం,ఆయా గోదాములలో హమాలీలకు యజమానులు కల్పించేఈపీఎఫ్, ఈఎస్ఐ, కనీస సౌకర్యాలు,మూడు గోదాములలో హమాలీ పని తీరు యజమానులతో గల సంబంధాలు, ప్రభుత్వం దృష్టికి హమాలీ సమస్యలు, మేనేజ్మెంట్ కాంట్రాక్టర్ల తో ఉమ్మడి సమావేశము,రాష్ట్ర మొత్తంలో ముఖ్యమైన హమాలీ పనులకు కామన్ రేటు నిర్ణయించుట,యూనియన్ లోని ప్రతిసభ్యుడు యూనియన్ ఆదేశాలుపాటిస్తూ తోటి హమాలీ కార్మికులకు యూనియన్ గురించి వివరించటం తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ రెడ్డి, కరీంనగర్ జిల్లా బాధ్యులు మోహన్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల, వరంగల్ జిల్లాల హమాలి సంఘాల నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ప్రతి రైతుకు రక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం పై కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా భూసార పరీక్ష సిబ్బంది రుద్ర వినాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని, భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చుని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కృషి విజ్ఞాన కేంద్రం- రామగిరి ఖిల్లా కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భూ ఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 8001804016 నెంబర్ కి కాల్ చేసి తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి (ఫీల్డ్ అసిస్టెంట్) మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఆర్యవైశ్యుల కుల దేవత అయిన వాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృత అభిషేకము అనంతరం మారేడు పత్రి తో లక్ష బిల్వార్చన, మామిడిపళ్ళ తో అలంకరణ చేశారు. మహిళలు మంగళ హారతులు పాడుతూ అమ్మవారిని స్తుతించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు యాంసాని రాఘవులు, కొల్లేటి అశోక్, నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, రావి కోటేశ్వర్ లింగం తో పాటు పలువురు వైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు

## వైభవంగా చెన్నకేశ్వర స్వామి భక్తోత్సవం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చెరుకు మహేందర్ రెడ్డి పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే స్వామి వారి కల్యాణం వేదపండితులు కృష్ణమాచారి , శ్రీనివాస్, ఉపేందర్ ల మంత్రోచ్చారణల మధ్య అత్యంత కన్నుల పండుగగా జరిపించారు. హోమ పూజ చేసిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలి

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలంలోని గత నాలుగు, ఐదు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యం తో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అన్నారు. సకాలంలో ఐకేపీ సెంటర్ లను ప్రారంభించక పోవడం,కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయకపోవడం అలాగే రైతులకు సరిపడ టార్పిలిన్ కవర్లను అందించకపోవడం వల్ల ధాన్యం తడిసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని రంగు మారడం,తేమ శాతం అని కోర్రిలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. గత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా దొడ్డు వడ్లు, సన్న రకాలుగా అని కాకుండా అన్ని వడ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం పాల్గొన్నారు.

## కన్వినెన్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే కన్వినెన్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కన్వినెన్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-3 జీఎం కార్యాలయం ముందు కన్వినెన్సు డ్రైవర్ల తో కల్సి ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా టెండర్ లో పేర్కొన్న విధంగా జీతాలు చెల్లించడం లేదని, అలాగే సీఎంపిఎఫ్ పేరుతో కటింగ్ చేస్తున్నారు కానీ యాజమాన్యం దగ్గర సీఎంపిఎఫ్ రికవరీ డబ్బులు నిల్వ 2023 వ సంవత్సరం నుండి ఉన్నాయని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవిరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ రామగుండం రీజియన్ ఇంచార్జి బుర్ర తిరుపతి గౌడ్, ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి ఎంఆర్ సి రెడ్డి, ఆర్జీ-3 అసిస్టెంట్ కార్యదర్శి డిటిరావు, అడ్రియాల ఫిట్ కార్యదర్శి గంగాధర్, ఎస్అండ్ పిసి సెక్రెటరీ నూనె కొమురయ్య, ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ ల కన్వినెన్సు డ్రైవర్స్, ప్రైవేట్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అలసత్వం

– క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలి – భాజపా జిల్లాధ్యక్షులు : ప్రతాప రామకృష్ణ

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తదితర భాజపా నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ రైతులు వరి కోతలు మొదలుపెట్టి నెలరోజులు దాటినా ఇప్పటి వరకు వడ్లు కళ్ళాలల్లో అకాల వర్షాలతో తడిసి మొలకెత్తుతున్నా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో మొద్దు నిద్ర వహిస్తుందని,వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనాలని, కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ. 500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని,వడ్ల కొనుగోలు జరిపే వరకు నిత్యం బిజెపి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్,బిజెపి పట్టణ అధ్యక్షులు,కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు,రూరల్ ఎంపీపీ బండ మల్లేశం,సంటి మహేష్, కోల కృష్ణ స్వామి,గోపు బాలరాజు,మైలారం శ్రీనివాస్, గుడిసె మనోజ్,మెరుగు లక్ష్మణ్,పిన్నింటి హనుమాన్లు,వాసం మల్లేశం యాదవ్,లక్ష్మిరాజం,బోనాల శివ,కుమ్మరి మారుతి,తదితర బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నా

– రుద్రవరం సింగిల్విండో చైర్మన్ : రేగులపాటి కృష్ణదేవ్ రావు

సూర్య, వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం లోని రుద్రవరం సింగిల్విండో పరిధిలోని సంకెపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ఎలాంటి అలసత్వం లేకుండా వేగవంతంగా ధాన్యాన్ని రవాణా చేయడం రుగుతుందని,పలువురు రాజకీయ నాయకులు ఎన్ని విమర్శలు చేసినా రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని రుద్రవరం సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవ్ రావు వెల్లడించారు.

## ఘనంగా శ్రీ కన్యకాపరమేశ్వరి మాత జయంతి వేడుకలు

– ఆర్యవైశ్య వాసవీ నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షులు,కృషిరత్న అవార్డు గ్రహీత : బుస్స శ్రీనివాస్

సూర్య, వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ పట్టణంలో శనివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా ఆర్యవైశ్య సంఘం కుల బాంధవుల సమక్షంలో ఘనంగా నిర్వ హించడం జరిగిందని ఆర్యవైశ్య వాసవీ నిత్యాన్న సత్రసంఘం అధ్యక్షులు, కృషిరత్న అవార్డు గ్రహీత బుస్స శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం నుండి పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు,వాసవీ మాత,లలితామాత పారాయణాలు,ఉయ్యాల సేవలను అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఓడిబియ్యం,సారే,పళ్ళు,పూలు,గాజులు సమర్పించి,భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారన్నారు.అమ్మవారి జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం వాసవీ యువసేన జిల్లా పట్టణ మహిళా ఆర్యవైశ్య సోదరీమణులతో అమ్మవారి పల్లకీసేవ,కోలా టాలతో, భజనలతో,అమ్మవారి శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు బుస్స శ్రీనివాస్ వెల్లడించారు.అమ్మవారి జయంతి ఉత్సవ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు సత్రం కమిటీ సభ్యులు సత్రం శ్రేయోభిలాషులు పాల్గొని, ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని, సత్రం కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.



## డీజిల్ కుంభకోణంపై విచారణ

– గతంలో పనిచేసిన సానిటరీ ఇన్స్పెక్టర్ పై విచారణ చేసిన ఆర్డీఎంఏ

– విచారణ నివేదికను సిడిఎంఏకు నివేదన

– ఆర్డీఎంఏ : షాహిద్ మసూద్

సూర్య,వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో 2022 సంవత్సరంలో రూ.8 లక్షల డీజిల్ కుంభకోణం జరిగింది. దీనిపై వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు అనంతరం గతంలో మున్సిపల్ కార్యాలయంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బి. నగేష్ ను వివరణ కోరగా ఆయన స్పందించకపోవడంతో అతన్ని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. దీనిపై విచారణను త్రిసభ్య కమిటీకి అప్పగించి,జిల్లా కలెక్టర్ పూర్తి నివేదికను తెప్పించుకున్నారు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలో ఆర్డిఎంఏ షాహిద్ మసూద్ నగేష్ కు సంబంధించిన జాయినింగ్ అయిన నాటి నుండి విధులు నిర్వహించిన కాలానికి సంబంధించిన ఫైళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అతని స్టేట్మెంట్ రికార్డ్ చేసి, దానిపై పూర్తి నివేదికను హైదరాబాద్ సిడిఎంఏ కు నివేదించనున్నట్లు ఆర్డీఎంఏ షాహిద్ మసూద్ తెలిపారు.ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ గోనె అన్వేష్, ఆర్డిఎంఏ కార్యాలయ సూపరిండెంట్ గుర్రం శ్రీనివాస్ ఉన్నారు.

## 10 శాతం యారన్ సబ్సిడీ అందించాలని వినతిపత్రం అందజేత

సూర్య తంగళ్లపల్లి



టెక్స్ టైల్ పార్క్ లో బతుకమ్మ చీరల 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులను తగ్గించకుండా గతంలో ఇచ్చిన మాదిరిగానే అందిం చే విధంగా చర్యలు తీసుకోవాలని టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పార్క్ మోహిజ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ , పార్క్ అధ్యక్షులు కూచన శంకర్ , జెల్ల సదానందం , అక్కల శ్రీనివాస్ , మేఘ అంజనేయులు , రాజశేఖర్ , చౌటపల్లి శ్రీనివాస్ , లహిక్ అహ్మద్ , చాంద్ ఫాషా తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికున్ని కాపాడిన తోటి గీత కార్మికులు

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గేరెపల్లి రవి గౌడ్ ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారింది. దీంతో భయభ్రాంతులకు గురి అయ్యారు. వెంటనే స్పందించిన తోటి గీత కార్మికులైన శోభన్, నారాయణ లు చెట్టు ఎక్కి రవి ని కిందకు దించి కాపాడారు. వర్షాకాలంలో జాగ్రత్తగా చెట్లు ఎక్కాలని వారు సూచించారు.

## భక్తిశ్రద్ధలతో భక్తుల ఊరేగింపు

సూర్య, హుజురాబాద్



భీరన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా శనివారం భక్తులు హుజురాబాద్ పట్టణంలో డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈనెల 16న ప్రారంభమైన భీరన్న కళ్యాణ ఉత్సవాలు శనివారం మూడవ రోజు సాంప్రదాయం ప్రకారం లింగాలు తీయుట, గంగ బోనం తీసిన అనంతరం హుజురాబాద్ పట్టణంలోని పలు వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్యాలు చేస్తూ భక్తిపారవశ్యంతో భీరన్న దేవున్ని తలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మక్కపల్లి కుమారస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరేణి సమ్మయ్య, తౌర్రి చిన్న సమ్మయ్య, భాష బోయిన సదానందం, భాష బోయిన ఓదెలు, గంద్రకోట రమేష్, గంద్రకోట సారయ్య, మక్కపెల్లి రమేష్, భాషబోయిన రాజ కొమురయ్య, సింగరేణి రవి, తౌర్రి అశోక్, జక్కుల రాజు, లెంకలపల్లి కుమార్, లెంకలపల్లి నవీన్, లెంకలపల్లి రవి, బద్దుల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం శాలపల్లి – ఇందిరానగర్ వద్ద శనివారం సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి ని బొలెరో వాహనం ఢీకొట్టడంతో ఆ వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల ప్రకారం... చెల్పూర్ కు చెందిన మండల సమ్మయ్య(55) తన పనుల నిమిత్తం సైకిల్ పై ఇందిరానగర్ కు వెళ్లాడు. పనులు ముగించుకొని చెల్పూర్ వస్తుండగా జమ్మికుంట నుంచి హుజురాబాద్ వైపు వస్తున్న బొలెరో వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో సమ్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతునికి భార్య, నలుగురు కుమారులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలో గాయత్రి మార్బుల్ షాప్ నిర్వాహకుడు, ఆర్ఎంపి ఇప్పలపల్లి రవీందర్ నెల రోజుల క్రితం శాలపల్లి – ఇందిరా నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయన స్నేహితులు స్వచ్ఛందంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఎవరికి తోచినంత వారు ఆర్థిక సాయం చేయడంతో రూ. 1,20,500 పోగు చేసి అతని భార్య రేణుక పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి ఆమెకు బాండ్ ను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు టి. రమేష్, శ్రీనివాస్, గోవర్ధన్, పరమేష్, జ్ఞానేశ్వర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వైపు యువత అడుగులు

**- హనుమాన్ సేవలో తరిస్తూ.. అర్థ మండల దీక్షలు - మాల ధారణ క్రమశిక్షణ, పెరుగుతున్న భక్తి భావం**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

**నేటి రోజుల్లో ఉదయం లేదు . సాయంత్రం లేదు.. వేళా లేదు.. పాలా లేదు.. చేతిలో ఫోన్ ఉంటే చాలు.. ఇక తమకు హద్దే లేదు.. అన్నట్లుగా యువత మారి పోతుంది.. నిత్యం సరదాలు, షికారులో మునిగి తేలుతూ పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి పోయారు. అలాంటి యువతలో ఒక్కసారిగా మార్పు చోటు చేసుకుని ఆధ్యాత్మిక పరిమళాలు విరబూసేలా భక్తి భావం వచ్చింది.**



**భక్తి మార్గం ఎంచుకుంటున్న యువత**

గతంలో ఫోన్ చేత పట్టుకుని వాట్సప్, ఫేస్బుక్ ఇన్స్ స్టా గ్రాం చాటింగ్ లతో బిజీగా ఉండే నేటి తరం యువకుల్లో కొందరు అధ్మాత్మిక బాటలో పయనిస్తున్నారు. తోటి యువతకు భిన్నంగా పూర్తి క్రమ శిక్షణతో భక్తి మార్గం ఎంచుకుంటున్నారు. సాత్విక జీవనం వైపు మక్కువ చూపుతున్నారు. ఆధ్యాత్మిక తత్వబుద్దిని కలిగి దీక్షల్లో తన్మయత్వాన్ని పొందుతున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో చాలామంది యువకులు హనుమాన్ మండల, అర్ధ మండల దీక్షలు చేపట్టారు.

**అంజన్న సేవలో తరిస్తూ..**

మండల కేంద్రంతో పాటు గ్రామాలలో హనుమాన్ దీక్ష చేపట్టి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంత యువకులు ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రస్తుతం అధిక సంఖ్యలో యువకులు దీక్షలను స్వీకరించి అధ్మాత్మిక భావనలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో స్వామి వారి దీక్షలను స్వీకరించిన యువత దీక్ష నియమాలు పాటిస్తున్నారు. ప్రతి సంవత్సరం స్వామి వారి మండల, అర్ధ మండల దీక్షలు జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యే ముందు దీక్ష చేపట్టి 41, 21, 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. దీక్షా కాలంలో ప్రత్యేక పూజలతోపాటు భజనలు చేస్తూ భక్తిభావాన్ని చాటుతున్నారు. దీక్ష చేపట్టిన రోజుల పాటు ధ్యానంలో గడపడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందుతున్నారు.

**నిగ్రహ శక్తి పెరుగుతుంది.**

**-చిలువేరు సదయ్య, శ్రీరాంపూర్.**



హనుమాన్ దీక్ష చేపట్టడంతో ఇంద్రీయ నిగ్రహ శక్తి పెరుగుతుంది. దీంతో వ్యవసనాలకు దూరంగా ఉండటం వల్ల ఆరోగ్యం బాగుటుంది. రోజుల పాటు దైవ నామస్మరణలో గడపటం వలన ప్రశాంతత చేకూరుతుంది. గత 7 సంవత్సరాల నుండి దీక్ష చేపడుతున్నాను.

**ఆధ్యాత్మికతో ప్రశాంతత**

**-నేరెళ్ల హరీష్, పెగడపల్లి.**



ఉదయం, సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు, భజనలు చేయడం ద్వారా మనస్సు చాలా ఆనందంగా ఉంటుంది. పూర్తి ఆధ్మాత్మిక భావనలో మునిగిపోతాం. మంచి ఆహారపు అలవాట్లు అలవడతాయి. దీక్షతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చు. గత తొమ్మిది సంవత్సరాల నుండి దీక్ష చేపడుతున్నాం.

**సన్మార్గంలో నడిపిస్తుంది..**

**-ముష్కే రవి, గంగారం.**



భక్తితో స్వీకరించే స్వామివారి దీక్ష సన్మార్గంలో నడిపిస్తుంది. జై భజరంగబలి సేవలో చాలా సంతృప్తి కలుగుతుంది. అందరం ఒక చోట కలిసి భక్తిగీతాలతో భజనలు చేయడం, భోజనం చేయడం వల్ల మానవ సంబంధాలు మరింత దగ్గరవుతాయి. హనుమాన్ ను ధ్యానించడం వల్ల మనో ధైర్యం కలుగుతుంది. గత పది సంవత్సరాల నుండి దీక్ష చేపడుతున్నాను.

# స్ట్రాంగ్ రూములు... ప్రతిరోజూ తనిఖీలు

**- తనిఖీ నిర్వహించిన రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ లను రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు పరిశీలించారు. శనివారం రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు జేఎన్టీయూ మంథని కళాశాలలో రామగుండం ,మంథని , ధర్మపురి, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూం లకు వేసిన సీల్ లను పరిశీలించి సంబంధిత రిజిష్టర్ లో సంతకం చేశారు. అదే విధంగా జూన్-04వ తేదీన జరగబోయే కౌంటింగ్ కి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, కెమెరా మానిటరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జేఎన్టీయూ రామగిరి కళాశాలలో జరుగుతుందని, ఈ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోలైన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చామని, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 3 అంచెల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజ్ తో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# TS EAPCET- 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయకేతనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శనివారం ప్రకటించబడిన ఎప్సెట్-2024 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మా చైతన్య విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించారు. అభిరామ్ 206, ధనుష్కుమార్ 566, మణిదీప్ రెడ్డి 751, వీరుకాక 10,000 లోపు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో 22 మంది విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు, %జూూాజజు%-2024 పరీక్షకు హాజరు అయిన వారిలో 80% మంది విద్యార్థినీ విద్యార్థులు క్వాలిఫై అయినారు. అనునిత్యం పర్యవేక్షణ, ఎప్సెట్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగామని చైర్మన్ రమేశ్ రెడ్డి అన్నారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఎప్సెట్ సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారు. మా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక విజయం సాధించారు. సంస్థ స్థాపించిన నాటి నుండి అన్ని పోటి పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకు అనందం వ్యక్తపరుస్తున్నాము. ఎప్సెట్-2024 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన మా శ్రీ చైతన్య అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి,జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాక్రిష్ణ, మోహన్రావు,ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి...

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శనివారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాబావ పరిస్థితులు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జయ దుర్గాదేవి ఆలయంలో చండీ హెూమం

**-పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని శ్రీ జయ దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన చండీ హెూమంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు పాల్గొన్నారు. ఇక్కడి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరిగి పదకొండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొప్పుల ఈశ్వర్- స్నేహలత దంపతులు అనంతరం చండీ హెూమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద పండితులు 700 హెూమ ఆహుతి మంత్రాలు (దుర్గాస్తశతి) చదువుతూ, మార్కండేయ పురాణంలో భగవాన్ వేద వ్యాసుడు 13 అధ్యాయాలలో చండికా దేవిని వివరించిన తీరును చెపుతూ హెూమాన్ని నిర్వహించారు. హెూమ సమయంలో శ్రీ సూక్త, దుర్గా సూక్త, దుర్గా స్తోత్రాలను పఠించారు. ఈ పూజా కార్యక్రమాల్లో వేద పండితులు శ్రీరాంబట్ల రమేష్ శర్మ, శివశర్మ, కాసర్ల వంశీకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**సూర్య - కథలాపూర్**

ఆకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని వెంటనే కోనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని శని వారం మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని తక్కళ్ళపల్లి, తాండ్రియాల, గంభీర్ పూర్, అంబారీ పేట, దూలూరు, బొమ్మెన,పోతారం, పోసానిపేట, ఊటు పల్లి, కథలాపూర్ గ్రామాల్లోని వరి కోనుగోలు కేంద్రాలను బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులను మాట్లాడుతూ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పిలుపు మేరకు వరి కోనుగోలు కేంద్రాలను సందర్శించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల వరి కోనుగోలు లో



జాప్యం జరిగి, వర్షాలకు వడ్లు తడిసి మొలకలు వచ్చిన అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు జిల్లా సత్యనారాయణ, గడ్డం రాజు, వెంపేట సంజీవ్, కొమ్ముల అనిల్, నల్ల రాజ రెడ్డి, ఎనుగు జలందర్ రెడ్డి, రెట్కతులు ఉన్నారు.

## ఎప్ సెట్ లో మెట్‌పల్లి విద్యార్థికి

# 5599 ర్యాంక్

**సూర్య మెట్‌పల్లి**



శనివారం విడుదలైనా ఎప్ సెట్ 2024 పరీక్ష ఫలితాల్లో మెట్‌పల్లి పట్టణానికి చెందిన పసునూరి రామ్ చరణ్ కి 5599 స్టేట్ ర్యాంక్ వచ్చింది. హైస్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ చదువులు చదివి కూడా, తాజా ఎప్ సెట్ అగ్రికల్చర్ అండ్ ఫార్మాసి స్ట్రీమ్ విభాగంలో 77.5 మార్కులతో ఈ ర్యాంక్ సాధించినట్టు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.

## నేడు జగిత్యాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జగిత్యాల 33 కెవి టౌన్ ఫిడర్ లైన్ దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు, లైన్ మెయింటనెన్స్ దృష్యా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏడిఈ జవహర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల పట్టణంలో గల జగిత్యాల టౌన్ 2 సెక్షన్ పరధిలో రాంబజార్, పురాణిపేట, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి , సాయిరాం నగర్,గోవింద్ పల్లి, శ్రీరాం నగర్, వెంకటాద్రి నగర్, కరీంనగర్ రోడ్డు లలో చెల్ గల్ సెక్షన్ పరిధి లో గల మోతే, వెల్దుర్తి, గొల్లపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పేర్కొన్నారు. జగిత్యాల టౌన్ సెక్షన్ 2 పరధిలో పాత బస్టాండ్,విద్యానగర్, ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల రోడ్, రాజీవ్ చౌక్, ధర్మపురి బై పాస్ రోడ్, గాయత్రి దేవాలయం ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం,విజయపురి, దయాల్ నగర్, బై పాస్ రోడ్, సీతారాం నగర్ కాలనీ, శంకులపల్లి, బీరయ్య గుడి ప్రాంతం, కొత్తవాడ, హనుమాన్‌వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురా, ఉస్మాన్‌పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా, శివ వీధి, పాత బస్టాండ్,అన్నపూర్ణ చౌరస్తా, విద్యానగర్, మిషన్ కాంపౌండ్,బ్రాహ్మణ వాడ, ప్రభుత్వ ఆసుపత్రి,తహసిల్ చౌరస్తా,జమ్మిగద్దె, అశోక్ నగర్, మోతే రోడ్, నాగేంద్ర నగర్, చిలుకవాడ, గాయత్రీ బ్యాంక్, మోచి బజార్, బుక్క వాడ,గొల్లపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## కన్వినెన్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే కన్వినెన్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కన్వినెన్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-3 జిఎం కార్యాలయం ముందు కన్వినెన్సు డ్రైవర్ల తో కల్సి ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా టెండర్ లో పేర్కొన్న విధంగా జీతాలు చెల్లించడం లేదని, అలాగే సీఎంపిఎఫ్ పేరుతో కటింగ్ చేస్తున్నారు కానీ యాజమాన్యం దగ్గర సీఎంపిఎఫ్ రికవరీ డబ్బులు నిల్వ 2023 వ సంవత్సరం నుండి ఉన్నాయని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవిరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ రామగుండం రీజియన్ ఇంచార్జి బుర్ర తిరుపతి గౌడ్, ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి ఎంఆర్ సి రెడ్డి, ఆర్జీ-3 అసిస్టెంట్ కార్యదర్శి డిటిరావు, అడ్రియాల ఫిట్ కార్యదర్శి గంగాధర్, ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ ల కన్వినెన్సు డ్రైవర్స్, ప్రైవేట్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## విదేశీ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్దన్ శనివారం తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పి. హెచ్. డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31లోగా %https://overseas.tribal.gov.in% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకుని,ఈఅవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోరారు.

## మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా ఆన్ రోడ్ చేయాలి

**- వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్**

**సూర్య కోనరావుపేట**



మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని త్వరగా ఆన్ లోడ్ చేస్తేనే తిరిగి లోడింగ్ చేయడానికి అవకాశాముంటుందని, కాబట్టి హమాలీలలను అధిక సంఖ్యలో పెట్టుకొని లారీలు వచ్చిన 24 గంటలలోగా ధాన్యం ఆన్ లోడ్ చేయాలని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ మిల్లర్లకు సూచించారు. శనివారం మండలంలోని నాగారం లో ని సరస్వతి రైస్ మిల్,కనగర్తి లోని మారుతి,కనకదుర్గ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి మిల్లులకు వస్తున్న ధాన్యాన్ని వెంటవెంటనే దించుకోవాలని,తద్వారా కొనుగోలు కేంద్రాల నుండి కూడా ధాన్యాన్ని త్వరత్వరగా లోడింగ్ చేయడానికి అవకాశముంటుందని అన్నారు. ధాన్యంలో కోత పెట్టరాదని, వెంటనే ట్రక్ షీట్ జారీచేయాలని అన్నారు. వీరి వెంట తహశీల్దార్ విజయప్రకాశ్ రావు,డిటి జయంత్ కుమార్,ఆర్ఐ ఉన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**సూర్య మేడిపల్లి**

బిఅకాల వర్షాలతో మేడిపల్లి మండలంలో కురిసిన భారీ వర్షాలకు తడిసిన వరి ధాన్యం ను వెంటనే కొనుగోలు చెయ్యాలని భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల శాఖ తరపున శనివారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరసన కార్యక్రమాన్ని రైతు మల్లేశం కు మద్దతుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి,మేడిపల్లి బీ జె పీ పార్టీ ప్రెసిడెంట్ ముంజ శ్రీనివాస్,జగిత్యాల జిల్లా కార్యదర్శి మఖిలి ఇస్రాయిల్,కిషన్ మోర్చ మండల ప్రెసిడెంట్ మామిడి ధర్మారెడ్డి,సీనియర్ నాయకులు ఏస్ ఎన్ రెడ్డి,యువమోర్చ మండల ప్రెసిడెంట్ గోస్కి మధు,మేడిపల్లి మండల అధికార ప్రతినిధి దాసరి రఘు,మండల వైస్ ప్రెసిడెంట్ దూలిపాక శంకర్,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## రత్నాకర్ రావు హయాంలోనే ఐదు వేల ఇందిరమ్మఇండ్లు నిర్మించాం

**సూర్య- కోరుట్ల**



మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో నిరుపేదల కోసం 5000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి అన్ని వసతులతో పూర్తి చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శనివారం పట్టణంలోని డబుల్ బెడ్రూమ్ ఇళ్లను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ ఇక్కడి నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విద్యాసాగర్ రావు పట్టణంలో కేవలం 80 ఇల్లు అసంపూర్తిగా నివాసయోగ్యం కానివి నిర్మించినాడని అన్నారు. కనీస మౌలిక వసతులు కూడా లేవని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలనుకృష్ణారావు కు విన్నవించారు. ఎన్నికల కో డ్ ముగిసిన అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక వసతుల కల్పన వేగంగా పూర్తి చేస్తామని అన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బాస రాజేష్ ,మేకల నరసయ్య, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## పారిశుధ్యం పై కళాబృందాలచే అవగాహన

**సూర్య మెట్‌పల్లి:-**



జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆదేశాలతో పౌర సంబంధాల శాఖ నేతృత్వంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ద్వారా బస్సుడిపో వద్ద చావడి వద్ద కొత్త బస్టాండ్ వద్ద కళాబృందాలు పారిశుధ్య సిబ్బందికి ఆర్పిలకు ప్రజలకు పారిశుధ్యం గురించి అవగాహన కల్పించినారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువల లో చెత్త వేయకుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని అక్కడ బ్లీచింగ్ చల్లాలని దోమల నివారణ చేపట్టాలని పారిశుధ్య సిబ్బందికి తెలిపారు. పారిశుధ్య సిబ్బంది ఎండలో జాగ్రత్త ఉండి విధులు నిర్వహించాలని మంచినీరు వెంబడి పెట్టుకోవాలని పాట పాడుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్,ముజీబ్,నిజాం,అశోక్ నరేష్ కళాబృందాలు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా స్థాయి అథ్లేంటిక్స్ పోటీలు ప్రారంభం

**4 సూర్య మెట్‌పల్లి:-**



జగిత్యాల జిల్లా స్థాయి అథ్లేంటిక్స్ క్రీడ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి అథ్లేంటిక్స్ జిల్లా కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభించారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల పట్ల దృష్టి సారించి క్రీడలపై అవగాహన పెంచుకొని క్రీడల్లో రాణించాలని కోరారు ప్రతి ఒక్కరూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని ప్రతి ఒక్కరి ఆలోచన మెరుగవుతుందని గెలుపు ఓటములను సహజంగా తీసుకొని ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో కోశాధికారి బైక్నీ. కొమురయ్య, యడ్లపురం అంజయ్య, గజలీ, రాందాస్, ఉపాధ్యాయులు మరిపెల్లి కార్తీక్, సిహెచ్ శంకర్, భవాని, కొమురయ్య, ఆల్ రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.